# కౌవలెన్సు

## మల్లాది వెంకటకృష్ణమూర్తి


ఆ మధ్య ఓ ప్రఖ్యాత ఫిలిం కంపెనీకి మాటలు రాశాను. ప్రేమ కథే అయినా, అది సరికొత్తతరహా ప్రేమకథ. స్క్రిప్ట్ పూర్తి కాక మునుపు ఫలానా నటీనటులను కున్నాం. మొత్తం స్క్రిప్ట్ పూర్త య్యాక అంతా చదువుకుంటే, ప్రేక్ష కులకి ఎలాంటి అభిప్రాయం లేని నటీనటులవుతేనే బావుంటుందన్నారు దర్శకులు. తెలుగులోని ప్రతి నటీ నటులకి ప్రేక్షకులలో ఓ మార్క్ వుండటంతో కొత్త నటీనటులయితే బావుంటుందనే నిర్ణయం తీసు కున్నారు. నిర్మాత అంగీకరించ డంతో ఓ తెలుగు, ఓ ఇంగ్లీష్ దిన పత్రికలలో కొత్త నటీనటులు కావా లని ప్రకటన ఇచ్చారు.

దాదాపు పాతికేళ్ళ అనేక మంచి తెలుగుచిత్రాలు అందించిన సంస్థ అవడం వల్ల, పేరున్న మంచి దర్శ కుడు ఆ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తూం డటం వల్ల, ముఖ్యంగా కేవలం ఫొటోలు చిరునామా తప్ప 'ఎంట్రీ ఫీస్' పెట్టకపోవటం వల్ల దేశం నలుమూలల నించి కొన్నివేల అప్లి కేషన్స్ ఔత్సాహిక నటీ నటుల నుంచి ః స్చాయి.

ఓర · సరదాగా ఆ అప్లి కేషన్స్ః పరిశీలిస్తుంటే చాలా విచి త్రాలు యటపడ్డాయి. సినిమాల్లో నటీ న లయిపోవాలన్న కోరిక మాత్రః కాక, ఆ అప్లికేషన్లు రక రకాల మనస్తత్వాలని, అమాయ కత్వా న్ని, గడుసుతనాన్ని... ఇలా నేకమయిన వాటిని బహి ర్గతం పాయి.

ఓ యన తన కూతురు అల్లుడు ఫొటో ని జతపరుస్తూ ఆ నిర్మాతకి రాసిన వుత్తరంలో "మా అల్లుడికి హీరో ఛాన్స్ ఇచ్చి హీరోయిన్‌గా ఇంకె వ్వయినా పెట్టుకున్నా, లేదా కూతు కి హీరోయిన్ ఛాన్స్ ఇచ్చి హీరో మరొకర్ని కుదుర్చుకున్నా వప్ప ం వాళ్ళిద్దర్నీ హీరో, హీరో యిన్ల బుక్ చేసే పక్షంలోనే మమ న్ని పిలిపించండి" అంటూ రాసా ు

న్‌షాప్ నడిపే ఓ పెద్దమని షి తన ంధువుగురించి రాస్తూ "ఆ అ మ్మాయికి డాన్స్ నేర్పించాను.




మీరు అన్ని విధాలా వుపయోగించు కోవచ్చు" అని రాసిన వుత్తరానికీ ఆ అమ్మాయి ఫొటో జతచేసాడు

ఓ పదహారేళ్ళ కుర్రాడు "మీకు ఫొటోలు కూడా పంపి చలేనంత దీనస్థితిలో వున్నాను. మీరు సరేనని జవాబు రాస్తే టిక్కెట్ లేకుండా రైలెక్కి వచ్చేస్తాను" అని పోస్ట్ కార్డ్ మీద రాసాడు.

ఓ ఔత్సాహికుడు పంపినఫొటో పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో. గమ్మ త్తేమిటంటే, మొహం కనపడకుండా వెనకనుంచి తీయించుకున్న ఫొటో పంపాడాయన ఎందుకోమరి.

మరో నటుడు ఫొటోతో బాటు తన బి ఏ డిగ్రీ గేమ్స్ స్పోర్ట్స్ సర్టిఫికేట్ల ఫొటోస్టాట్ కాపీలు కూడా


జయప్రద మీ పాద పద్మములకు నమస్కరించి భక్తితో వ్రాయునది.

మా కాలేజీలో నన్నంతా జూని యర్ జయ పద అంటారు ఫొటో చూస్తే మీకే అర్ధమవుతుంది జయ ప్రదగారికి ఎలాంటి ఇబ్బంది కలి గించకు డా నేను నటించగలనని హామీ ఇచ్చుచున్నాను. అధికంగా వ్రాసినందుకు మన్నించండి

మీ జూనియర్ జయప్రద"

ఆయన వయసు దాదాపు ఏభై వుండవచ్చనిపించింది. చక్కటి ఇంగ్లీష్‌లో టైప్ చేయబడి వుందా ఉత్తరం ఆ ఉత్తరంతో పాటు పదేనిమిది ఏళ్ళ తన కూతురిఫొటో పంపుతూ ఇలా రాశాడాయన

మా అమ్మాయి పేరు జన్మ




పంపాడు. వాటి ప్రస్తావన ఏకి టనలో లేకపోయినా. "నాకు నటన తెలీదు కానీ మీదగ్గర నటించగల నన్న నమ్మకం నాకుంది" అని కూడా రాసాడు

మరో వుత్సాహవంతుడు "మీరు నన్ను తప్పకుండా సెలెక్టు చేసు కుంటానన్న హామీఇస్తే నా పేరు మీద వున్న స్థలం అమ్మేసి డబ్బు తీసుకువస్తాను నన్ను మీలాంటి పెద్దలే ఎంకరేజ్ చేయాలి" అని రాశాడు అది కవరులో 'పర్సనల్' అని మార్క్ చేయబడ్డ మరొక కవరులో వుంది


ఓ అమ్మాయి పంపిన ఫొటోతో బాటు వచ్చిన ఉత్తరం ఇలా ఉంది

"దైవసమానులైన కళామతల్లి ముద్దుబిడ్డలైన గౌరవ పూజ్యులైన దర్శక, నిర్మాతలకు మీ జూనియర్

నక్షత్రాన్ని బట్టి పట్టాను ఆమె ఆరవ ఏట జాతకం రాయిస్తే అరు కళలలోని ముఖ్యకళ అయిన నటనలో ఆమె తన 18వ ఏట నుంచి రాణిస్తుందని జ్యోతిష్కుడు రాశాడు, మొదటి చిత్రంలో ఆమె లాభాలు, అమ్మాయికి పేరు కూడా తెచ్చిపెడుతుందని రాసాడు. మీరు కోరితే అమ్మాయితోబాటు ఆ జాత కాన్ని కూడా తీసుకువస్తాను"

ఓ జిల్లా హెడ్‌క్వార్టర్స్ నుంచి వచ్చిన కవరులో బుర్రకథ చెప్పే వారి గ్రూప్ ఫొటో ఆ వేషాల్లో వుంది.

"మీ చిత్రంలో బుర్రకథ సీన్ లేకపోయినా ఇప్పుడు పెడితే మేం వచ్చి ఫ్రీగా ఏక్ట్ చేస్తాం" అని ఆ ఫొటోలోని వారంతా సంతకాలు చేసారు




మరో ఉత్సాహవంతులు కొందరు అప్పటికప్పుడు ఫొటో తీయించుకొని స్టూడియోలో తీసుకొని కవర్లో పెట్టిపెట్టారు. ఫొటోలు ఆరకుండా తడిగా వుండగానే కవర్లో పెట్టడంవల్ల కవరు చింపితే వుత్తరానికి అవి అతుక్కుపోయి మొహాలు కనబడకుండా పోయాయి


నేను మీ చిత్రంలో ఉచితంగా నటించదలచుకున్నానంటూ ఓ నటుడు వుత్తరం రాసి తనఫొటోని జత పరిచాడు. ప్రకటించింది సాంఘికం అని అతను గమనించాడో లేదో మరి గదతో హనుమంతుడి గెటప్‌లో వున్న ఫొటోని పంపించాడు మహానుభావుడు.

ఓ అమ్మాయి భయం భయంగా నటించడానికి అప్లికేషన్, ఫొటోలు పంపుతూ కేరాఫ్ ఓ టైప్ రైటింగు కంపెనీ చిరునామా ఇచ్చింది.

"మా ఇంటికి రాయకండి. నేను టైపు నేర్చుకునే పై చిరునామాకు రాయండి. సినిమాల్లో నటిస్తానని తెలిస్తే మా వాళ్లు వీపు చీరేస్తారు. నన్ను ఎన్నుకుంటే ఏదోవిధంగా వచ్చేస్తాను" అంటూ రాసింది ఆ అమ్మాయి.

"అందరూ కొత్త వాళ్ళతో చిత్రాన్ని నిర్మిస్తున్న మీ ప్రయత్నాన్ని అభినందిస్తున్నా. నా వయసు 60. నేను 8 ఏళ్ళనించి 50 ఏళ్ళ వయసుదాకాగల ఏపాత్రలోనైనా నటిస్తా. జవాబు కోసం ఎదురుచూస్తా" అంటూ ఓ నటుడు రాసా … ఆయన ఫొటో వయసు ఇలకా …క్కువ ఉందనే అనుమానం కలిగి… …లా ఉంది.

ఓ …టి తన ఫొటోని పంపింది అంద…గానే. కాని అందరూ పంపిన … …ఫొటోకాన్ …కాపీ …ఫేమ్




చేయని ఫొటోనే పంపింది …ఫ్రేమ్ కున్న …ద్దం అదృష్టవశాత్తు రవాణాలో …రగలేదు

ఓ …టుడు ఫొటోతోబాటు పంపిన ఉ…్తరం 14 అ…రావులుంది. అతి తె…్కువ రాసినవారు ఫొటోలకి స్టే…ల్ చేసిన స్లిప్‌మీద "చిరంజీవిని …ట్టేది నేనే" అని!

మ… సినిమా కంపెనీనుంచి వచ్చిన …త్తరాన్ని. ఫొటోని పంపుతూ …నటుడు ఇలా రాశాడు. "ఈ …మరో కంపెనీ నన్ను ఇంటర…్వ్యూకి పిలుస్తోందంటే నాలో ఖచ్చిత…గా ప్రతిభ ఉన్నట్టే. నన్ను చూసి… ఇంకొకర్ని సెలెక్ట్ చేసుకో వద్దని …రుతున్నాను."

ఆ మరో సినిమా కంపెనీ నుంచి వచ్చిన ఉత్తరంలో "వచ్చేప్పుడు మీతోబాటు అడ్మిషన్‌ఫీజుగా వందరూపాయలు తీసుకురావలెను" అని ఉంది.

"నేను రాజకీయాలలో తిరుగుతూంటాను కాబట్టి చిన్న చిన్న పన్లు కూడా చేసిపెట్టగలను" అని రాసాడో నటుడు. అప్పట్లో ఓఆడ మంత్రితో తీయించుకున్న ఫొటోని సాక్ష్యంగా జత చేసాడా రాజకీయ నటుడు

ఓ మెడికో స్టెతస్కోప్‌తో తీయించుకున్న ఫొటో పంపాడు. చాలామంది తమ వివరాలతోపాటు, తాము నటించిన నాటకాల తాలూకు పాంప్లెట్స్ స్టేజీమీద నాటకం జరుగుతుండగా తీయించుకున్న స్టిల్స్ పంపారు ఒకరిద్దరు మిగతా నటీనటుల ఫొటోలు కనబడకుండా ఆ మొహాలకి ఇంకు పూసి పంపటం కూడా జరిగింది.

ఓ నాటకంలో నటించి బహుమతిని నటి జమున నుంచి తీసుకుంటూన్న ఫొటోని పంపారు దాన్ని చూసి దర్శకుడు నవ్వుతో జోక్ చేసారు

"ఇంతకీ ఈ ఫొటో పంపింది జమునా లేక ఈఅబ్బాయా?"


మోహన్‌బాబులా డైలాగ్స్ చెప్పగలనంటూ ఓ ఉత్తరం రాసిన నటుడు మొదటిపేరాలో ఇలా రాసాడు

"దర్శక నిర్మాతలకు ఆఫీసు ఉద్యోగస్తులకు మొదటగా నా ప్రణామాలు."

మరో నటుడు రాసిన ఉత్తరంలో, "ఫొటోలందు నా మొహం చాలా బాగారాలేదు అంటే నా మొహం చాలాబాగాలేదని కాదు. అలా అనిబావుంది అని కాదు. ఫొటోలో సరిగా రాలేదు. నా మొహం బాగా లేదని నన్ను మరిచిపోవద్దు. కాబట్టి నాకు అవకాశం యివ్వగలరని ప్రార్థించుచూ మీరు యిచ్చిన ఈ అవకాశానికి మదీయమానసమనిదం పూర్ణానంద తుందిలమైనది!

ఓ నటుడు ఉత్తరంలో రాసిన ఓ వాక్యం. "నా గురించి మీరు అన్ని విషయాలు విచారించుకోవచ్చు. కావాలంటే మీ సందులోని నూతన్‌ప్రసాద్ సెక్రటరీని అడగండి".

"నా పేరు రేలంగి ఇటీవల స్వర్గాని కెళ్లాను. మీరు వేషం ఇస్తానంటే వస్తాను. నేను అప్పుడప్పుడు తెలుగు సినిమాల్లో హాస్య పాత్రల్లో నటించాను. స్వర్గంలో ఫొటోగ్రఫర్లు ఉండరు కాబట్టి ఫొటో



# స్నేహలత

**ఎన్. రాజమొగిలి**

బి. యస్సీ. ప్రథమ. వయసు 19 సం॥లు. నవలా పఠనం, సినిమాలు చూడడం, కలం స్నేహం హాబీలు. ఇంటి నెం. 15-2-45, రంగంపేట్ వరంగల్-506007.

* **ఆర్. శంకర్ రావు**

ఇంటర్. సింగరేణి కాలరీస్‌లో ఉద్యోగం. వయసు 24 సం॥లు. కలం స్నేహం, ప్రకృతి ఆరాధన, సినిమాలు చూడడం హాబీలు కేరాఫ్ ఎస్. కె. ఆర్. సైకిల్/టాక్సి, నియర్ సబ్ జైల్, ఇల్లందు-పోస్ట్, ఖమ్మం జిల్లా.

* **పి. నాగేశ్వరరావు**

ఇంటర్. వయసు 17 సం॥లు. పత్రికలు చదవడం, వ్యాయామం హాబీలు. కేరాఫ్ పి. రాముడు, పూజారి పాలెం, పులివెందపోస్టు, కొత్తపేట తాలూకా, తూర్పు గోదావరిజిల్లా.

* **యం. జనార్ధన్**

బి. కాం. ప్రథమ. వయసు 18 సం॥లు. సినిమాలు చూడడం, చెస్ ఆడడం హాబీలు కేరాఫ్ యం. రామ్మూర్తి, సబ్ అసిస్టెంట్ (ఎ.జీ.) కోట-524411, నెల్లూరుజిల్లా.

* **కె. రంగారెడ్డి**

టి. ఎ. సర్వీస్ ఇంజనీర్. వయసు 23 స... ు. కలం స్నేహం, ఫొటో గ్రఫీ, చిత్రలేఖనం హాబీలు ఇంటి. నెం. ...-2-1105/8, తిలక్‌నగర్, నల్లకు..., హైదరాబాద్-500044.

* **యం... నరసింహమూర్తి**

బి... వయసు 20సం॥లు. ప్రకృతి ఆరాధ..., కలంస్నేహం హాబీలు. కో-ఆపరే... స్టోర్స్, శ్రీశైలండాప్ వెస్ట్, మహా... ్‌నగర్-509326

* **ఎస్. సత్తయ్య**

జ... ాన్ లైన్‌మేన్. వయసు 27 సం॥లు... రేడియో వినడం, చిత్రలేఖనం, బాడ్మి...న్ ఆడడం హాబీలు. కేరాఫ్ టెలిఫో... ఎక్స్ఛేంజి. యెల్లారెడ్డిపోస్టు, నిజామా...బాద్‌జిల్లా.

* **వై. రవీంద్ర**

ఇ...ర్ వయసు 18 సం॥లు. పుస్త...ం చదవడం' కలం స్నేహం. ప్రకృ... ఆరాధన హాబీలు. ఇంటి నెం 16/2... పాండురంగస్వామి వీధి, ధర్మ...ం. అనంతపురం జిల్లా.

* **జి. ... సత్యసిద్దేశ్వర్**

బి...ం. ప్రథమ. వయసు 18 సం॥లు. సినిమాలు చూడడం, పాటలు పాడ... హాబీలు. సన్నాఫ్ జి వెంకట రామ..., 4-44, బెపాస్ రోడ్. పీలేరు ...17214. చిత్తూరు జిల్లా.

* **యం. యస్. ఆర్. సి. మూర్తి**

యం. బి బి.యస్. తృతీయ. పుస్తక పఠనం, టేబిల్ టెన్నిస్, చదరంగం ఆడడం, విహారయాత్రలు. అభిరుచులు 8-2-53, ఆవులమంద. సికిందరాబాద్-500003.

* **ఎ. జనంత్**

బి. ఎ. వయసు 26 సం॥లు. చదరంగం, చిత్రలేఖనం, కలం స్నేహం హాబీలు. ఇంటి నెం 10-176/10. పటన్‌చెరు-502319, మెదక్ జిల్లా

* **వి. బి. నరసింహారెడ్డి**

కార్టూనిస్ట్ వయసు 21 సం॥లు. కార్టూన్లు గీయడం, సైకాలజీ, ప్రకృతి ఆరాధన హాబీలు. వార్కు వెనుక రోడ్, కొరిటెపాడు గుంటూరు-522007.

* **ఎ. ఎస్. మణి**

వయసు 23 సం॥లు. క్రికెట్ ఆడడం, నవలలు చదవడం యిష్టాలు. పి. ఒ. బాక్స్ నెం-25203. సఫట్, కువైట్. అరేబియన్‌గల్ఫ్.

* **బి. పద్మావతిదేవి**

10వ తరగతి. వయసు 15సం॥లు పుస్తకాలు చదవడం నాటకాలు వినడం యిష్టాలు. డాటరాఫ్ బి. గోపాలరావు. ఇంటినెం-89, జూపూడి పోస్టు, కృష్ణా జిల్లా 521226.

* **డి. హరిబాబు**

యల్. ఇ. ఇ వయసు 19 సం॥ పుస్తక పఠనం, సినిమాలు చూడడం సంగీతం వినడం హాబీలు సన్నాఫ్ మహదేవ, రామక్కపేట పోస్టు దుబ్బాక తాలూకా, మెదక్‌జిల్లా-502 108

* **సి. హెచ్. శ్రీనివాసరావు**

ఇంటర్. వయసు 19 సం॥లు కలం స్నేహం, పత్రికా పఠనం, నాటకలలో నటించడం హాబీలు. గౌరిదేవి పేట-507134, భద్రాచలం తాలూకా ఖమ్మం జిల్లా.

* **జి. సి. మోహన్**

బి టెక్ వయసు 20 సం॥లు కవితలు, నృత్యం హాబీలు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ హాస్టల్స్, అమరావతి-11, జె ఎన్ టి యూనివర్శిటీ అనంతపూర్-515002

* **వి. వినోద్‌రావు**

బి.ఎ. వయసు 23 సం॥లు ఫొటోగ్రఫీ, చిత్రలేఖనం, రేడియోవినడం హాబీలు వెంకటాపూర్-505... వేములవాడ తాలూకా. కరీంనగర్ జిల్లా

---

జతచేయటంలేదు" అని ఓ ఉత్తరం వచ్చింది. ఎవరో కాని ఆ కుర్రాడిని ఓ సారి చూడాలనుంది.


చాలామంది దినపత్రికలోని చిరునామాని చింపి కవరుమీద అతికించడంతో. తెలుగు తెలియని అరవ పోస్ట్‌మేన్‌కి ఇబ్బంది కలిగినట్లుంది. చిరునామాని ఎవరో ఇంగ్లిషులోకి తర్జుమాచేసి రాసారు ఆ కవర్లన్నిటిమీద. బేరర్ లెటర్స్ అన్నీ తిప్పి పంపబడ్డాయి. చాలా ...ంది స్వయంగా ఆ సినిమా కంపెనీ... వచ్చేసారు. మళ్ళీ ఉత్తరాలు ...ా ఎందుకని.

"నాకు నటన తెలీదు. కానీ ...చెబితే అలా చేయగలను"

అం... ాసిన వ్యక్తినుంచి "నేను ...కాల పాత్రల్లోనటించగలను. ఎన్... డైలాగ్స్‌వున్న పుస్తకం ...ు పదిహేనుషాలు అవి చదివి ...గతి నిరూపిస్తాను" అంటూ ...త్మవిశ్వాసంతో రాసిననటుడిదాకా ...కి వెండితెరమీద బంగారు ...ు పోవాలనే కోరిక. ఆత్మత ...సిపించాయి తమ సామర్ధ్యం ...భవిష్యత్తుమీద నమ్మకం ఉ...యి.

అప్లికేషన్స్ మనిషిలోని ...రక ...ాల భావాలకి, గుణాలకి ప్రతీ ...కగ ...లిచాయి.

...న్నిక చేయబడ్డ నటీనటులకి




మద్రాసుకి రమ్మని ఆహ్వానిస్తూ రాసిన ఉత్తరాలని పోస్ట్‌చేసిన ఆ కంపెనీ ప్రొడక్షన్ అసిస్టెంటు చెప్పాడు.

"చివరికి ఎన్నిక చేయబడ్డవాళ్లు ఏఎన్నార్ లేదా ఎన్టీఆర్ అంత గొప్ప నటులవచ్చు. కాని మద్రాసు రమ్మని వచ్చిన ఉత్తరాన్ని పోస్ట్ చేసింది నేనేనని అప్పుడు గుర్తించుకుంటే నాకంతే చాలు."